మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066



రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :119 ఎడిటర్: గొడిశాల సోమయ్య బుధవారం 25-09-2024 పేజీలు :4 వెల : 2రూ


## తెలంగాణలో 38 కాలేజీల్లో

# జాబ్ గ్యారంటీ కోర్సు..

### నేడు సీఎం రేవంత్ చేతుల మీదగా శ్రీకారం



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, సెప్టెంబర్ 24: రాష్ట్రంలో ఈ ఏడాది డిగ్రీ, ఇంజనీరింగ్ లో చేరిన విద్యార్థులకు బ్యాంకింగ్ ఫైనాన్స్ ఇన్సురెన్స్ రంగంలో ఉద్యోగాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుంది. రెగ్యులర్ డిగ్రీతో పాటు మినీ డిగ్రీ కోర్సుగా బీఎఫ్ఎస్ఐ నైపుణ్య శిక్షణను అందించే వినూత్న కార్యక్రమాన్ని ఈ నెల 25న (రేపు) ప్రారంభిస్తోంది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ కార్యక్రమాన్ని ఆవిష్కరిస్తారు. ఉన్నత విద్యామండలి గుర్తించిన 18 ఇంజనీరింగ్ కాలేజీలు, 20 డిగ్రీ కాలేజీల్లో చదువుతున్న 10 వేల మంది విద్యార్థులకు ఈ శిక్షణను అందించనుంది. రాష్ట్రవ్యాప్తంగా పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు మేలు జరిగేలా ఈ కాలేజీలను ఎంపిక చేసింది. ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక జాబ్ డిమాండ్ ఉన్న బీఎఫ్ఎస్ఐ సంస్థలకు అవసరమైన నిపుణులను తీర్చిదిద్దేందుకు ఈ కోర్సు ఉపయోగపడుతోంది. అత్యంత ఖరీదైన ఈ కోర్సును డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉచితంగా అందించనుండటం విశేషం. ఈ ప్రోగ్రాంలో భాగంగా శిక్షణ తీసుకోనున్న 10 వేల మంది విద్యార్థుల వివరాలతో రాష్ట్ర ఉన్నత విద్యామండలి ప్రత్యేక ఆన్లైన్ పోర్టల్ రూపొందిస్తోంది. విద్యార్థుల బయోడేటాతో పాటు చదువుతున్న కాలేజీ, వారి విద్యార్హతలు, సాంకేతిక కోర్సుల అనుభవం వివరాలన్నీ అక్కడ పొందుపరుస్తారు. బీఎఫ్ఎస్ఐ రంగంలో పేరొందిన కంపెనీలు తమకు అవసరమైన ఉద్యోగులను ఎంపిక చేసుకునేందుకు ఈ పోర్టల్ వారధిగా పని చేస్తుంది. బీఎఫ్ఎస్ఐ కంపెనీలు ఈ పోర్టల్లో ఉన్న విద్యార్థులతో నేరుగా వీడియో కాల్ ద్వారా ఇంటర్వ్యూ చేసే వీలుంటుంది. దీంతో డిగ్రీ, ఇంజనీరింగ్ లో చేరిన విద్యార్థులకు చదువుతో పాటు ఉద్యోగ భరోసాకు ప్రభుత్వం కొత్త బాటలు వేసింది. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సహకారంతో బీఎఫ్ఎస్ఐ కన్సార్టియం మినీ డిగ్రీ కోర్సుకు అవసరమైన సిలబస్ రూపొందించింది. ప్రభుత్వంపై ఆర్థిక భారం లేకుండా సీఎస్ఆర్ నిధులను సమీకరించి మూడేండ్ల పాటు ఈ శిక్షణను అందించేలా మంత్రి శ్రీధర్?బాబు బీఎఫ్ఎస్ఐ సంస్థల ప్రతినిధులతో పలుమార్లు సంప్రదింపులు జరిపారు. %జూఖక్షరా% అనే సంస్థ ఈ ప్రోగ్రాంకు రూ. 2.50 కోట్లు అందించేందుకు ముందుకు వచ్చింది. విద్యార్థులకు ఉపాధి కల్పించేలా జీసీసీలకు, ప్రభుత్వానికి అనుసంధాన కర్తగా ఉండటంతో పాటు సీఎస్ఆర్ నిధులను సమీకరించనుంది.

## చెరువుల్లో నిర్మాణాలపై

# హైడ్రా కు లేఖ.



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరడా ఝులిపిస్తోంది. అక్రమ నిర్మాణాలను కూల్చివేతను మరింత వేగవంతం చేస్తోంది. హైడ్రా మరో కీలక నిర్ణయం తీసుకుంది. చెరువుల్లో నిర్మాణాలపై %ఎవీణూ%కు హైడ్రా కమిషనర్ లేఖ రాసింది. ఎఫ్‌టీఎల్ లేదా బఫర్‌లో నిర్మాణాలకు పర్మిషన్ రద్దుచేయాలని లేఖలో కోరారు. అనుమతులను మరోసారి రీ వెరిఫై చేయాలని సూచించారు. కోమటికుంటతో పాటు 5 చెరువుల్లో అక్రమ నిర్మాణాలకు పర్మిషన్ రద్దు చేయాలని కోరారు.మరోవైపు ఆక్రమణల కూల్చివేతల అంశంలో హైడ్రా దూకుడు కొనసాగుతోంది. ఏకకాలంలో కూకట్‌పల్లిలో, అమీన్‌పూర్ మునిసిపాలిటీలోని కిష్టారెడ్డిపేట, పటేల్‌గూడలో ప్రభుత్వ భూముల్లోని నిర్మాణాలను నేలమట్టం చేసింది. కూకట్‌పల్లి శాంతినగర్‌లోని నల్లచెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో, కిష్టారెడ్డిపేట, పటేల్‌గూడలోని నాలుగు ఎకరాలకుపైగా విస్తీర్ణంలోని నిర్మాణాలను కూల్చివేసింది. ఇదిలా ఉండగా, చెరువులు, నాలాల ఆక్రమణలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మూసీ పరివాహక ప్రాంతాల్లోని పేదల వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు. పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ప్రత్యామ్నాయం చూపాలన్నారు. ఔటర్ లోపలి చెరువుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. చెరువుల దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కీలక ఆదేశాలు జారీ చేశారు.

# ఓరి దుర్మార్గుడా..



**నమస్తే హైదరాబాద్ :** దోహద్, సెప్టెంబర్ 24: గుజరాత్లోని దాహోద్లో ఘోర సంఘటర జరిగింది. స్కూల్ ప్రిన్సిపల్ ముక్కుపచ్చలారని ఓ చిన్నారిని దారుణంగా చంపి, స్కూల్లోనే పాతిపెట్టాడు. అనంతరం ఏమీ ఎరగనట్లు స్కూల్లో నాటకాలు ఆడసాగాడు. అతడి ప్రవర్తనపై అనుమానం వచ్చిన పోలీసులు తమదైన శైలిలో ప్రశ్నించగా నేరం అంగీకరించాడు. వివరాల్లోకెళ్తే..గుజరాత్‌లోని దోహాద్ జిల్లాలోని పిపాలియాలోని ఒక ప్రాథమిక పాఠశాల ప్రిన్సిపాల్ గోవింద్ నట్ (55) ఒకతో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని(6)ని స్కూల్కు తీసుకెళ్లేందుకు ఇంటి వద్ద కారులో ఎక్కించుకున్నాడు. అయితే ఆ రోజు సాయంత్రం బాలిక ఇంటికి చేరుకోలేదు. దీంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మొత్తం 10 బృందాలుగా గాలింపు చర్యలు చేపట్టారు. చివరికి ఈ నెల 19వ తేదీన చిన్నారి మృత దేహం పాఠశాల కాంపౌండ్‌లో లభ్యమైంది. పోస్టుమార్టం నిర్వహించగా.. ఊపిరాడక చిన్నారి మృతి చెందినట్లు తేలింది. దర్యాప్తులో వారికి విస్తుపోయే నిజాలు తెలిశాయి. బాలిక కనిపించకుండా పోయిన రోజు (సెప్టెంబరు 19) ప్రిన్సిపల్ అతని కారులో పాఠశాల వద్ద డ్రాప్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. అయితే ఆ రోజు బాలిక పాఠశాలకు రాలేదని విద్యార్థులు, ఉపాధ్యాయులు పోలీసులకు చెప్పారు. అదే రోజు సాయంత్రం స్థానికులతో కలిసి బాలిక తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకోగా,

2లో

# భారత అభివృద్ధికి బాటలు..



**నమస్తే హైదరాబాద్ :** భారత ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటన ముగిసింది. తయారీ, ఆవిష్కరణకు భారత్‌ను గమ్యస్థానంగా చూడాలని అమెరికన్ టెక్ కంపెనీలకు మోదీ విజ్ఞప్తి చేశారు. భారత్‌తో కలిసి సహ–అభివృద్ధి, సహ–డిజైన్, సహ ఉత్పత్తి చేయాలని సూచించారు. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటనలో తీసుకున్న నిర్ణయాలను కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయేలో చేరిన పార్టీలకు చెందిన పలువురు పెద్ద నేతలు ప్రశంసించారు. దీంతో పాటు ప్రధాని పర్యటన విజయవంతమైందని నేతలు ఆయనకు స్వాగతం పలికారు. భారత్, అమెరికాల మధ్య పెట్టుబడులు పెంచేందుకు తీసుకున్న నిర్ణయాలను స్వాగతించారు. వీరిలో జేడీయూ అధినేత, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, ఆంధ్రప్రదేశ్ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు వంటి పెద్ద నేతలు కూడా ఉన్నారు. దీనివల్ల అత్యాధునిక సాంకేతిక రంగాల్లో పెట్టుబడులు పెరుగుతాయని, అభివృద్ధికి కొత్త దారులు తెరుచుకోవచ్చని నేతలు తెలిపారు. ఈ సందర్భంగా బీహార్ సీఎం నితీష్ మాట్లాడుతూ.. పర్యటన చాలా విస్తృతమైన ప్రభావాలను చూపుతుందని అన్నారు. ప్రధాని అమెరికా పర్యటన సందర్భంగా చేసిన ప్రకటనలు, వాటి నుంచి ఉత్పన్నమవుతున్న కొత్త అవకాశాలతో బీహార్ ప్రజలు ఉత్సాహంగా ఉన్నారని ముఖ్యమంత్రి ట్వీట్ చేశారు. ప్రపంచ నాయకులు, ప్రవాస భారతీయులు ప్రధానమంత్రికి ఇచ్చిన సాదర స్వాగతం ఆయన నాయకత్వాన్ని బలపరుస్తుందని వ్యాఖ్యానించారు. ప్రధాని పర్యటనతో సుదూర, సానుకూల ప్రభావాలను కలిగి ఉంటుందని, పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకున్న మోడీకి అభినందనలు తెలిపారు.

# తెలంగాణలో కొత్త ఇంధన విధానం..

**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో హరిత ఇంధన ఉత్పత్తికి అపార అవకాశాలు ఉన్నాయని ఇటీవల చేపట్టిన అధ్యయనం ద్వారా వెల్లడైంది. రాష్ట్రాలవారీగా సౌర, పవన విద్యుత్తుతో పాటు, పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్రాజెక్టుల (పీఎస్పీ) ద్వారానూ ఉత్పత్తి సామర్థ్యాన్ని పరిశీలించి ఎంఎన్ఆర్ఈ కీలక వివరాలు సేకరించింది. ఈ అధ్యయనం ప్రకారం, తెలంగాణలో రోజువారీ 35,100 మెగావాట్ల హరిత ఇంధనం ఉత్పత్తి చేయగల సామర్థ్యం ఉన్నప్పటికీ, ప్రస్తుతం స్థాపిత విద్యుత్ ప్లాంట్ల ద్వారా కేవలం 6,200

2లో



## అమృత్ పథకం చుట్టూ

### తెలంగాణ రాజకీయం..



**నమస్తే హైదరాబాద్ :** అమృత్ పథకం తెలంగాణలో రాజకీయ మంటలు రాజేస్తోంది. అమృత్ పథకం టెండర్లపై ఆరోపణలు, సవాళ్లు పొలిటికల్ నిప్పులు కురిపిస్తున్నాయి. నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ముఖ్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లతో రాజకీయం రంజుగా మారింది.. ఈ క్రమంలోనే.. బీఆర్ఎస్? మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్? రెడ్డి కీలక వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశంగా మారింది. అమృత్ టెండర్ల విషయంలో కేటీఆర్?ను పూర్తిగా ఎవరో తప్పుదోవ పట్టించారని కందాల ఉపేందర్? రెడ్డి అన్నారు. త్వరలోనే ఈ అంశంపై కేటీఆర్‌తో మాట్లాడతానన్నారు. మరోవైపు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో తాను బాగానే ఉంటానని తెలిపారు. పొంగులేటి ఇంటి శుభకార్యాలకు కూడా తాను వెళు తుంటానని ఆయన అన్నారు. అయితే రాజకీయాలకు, వ్యాపారానికి సంబంధం లేదన్నారు. అమృత్ టెండర్లలో కుంభకోణం జరిగిందని పెద్ద ఇష్యూ చేసి మాట్లాడటం సరికాదన్నారు. అమృత్ పథకంపై కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో బీఆర్ఎస్‌కే చెందిన కందాల ఉపేందర్ రెడ్డి.. కీలక కామెంట్స్ చేయడం హాట్ టాపిక్‌గా మారింది.అమృత్ టెండర్లలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి చేసిందని ఓవైపు కేటీఆర్ ఆరోపణలు

2లో

# ఓరి దుర్మార్గుడా..

వారు గేటు సమీపంలో బాలిక వస్తువులను గుర్తించారు. దీంతో కేసు ప్రిన్సిపల్ చుట్టూ తిరగసాగింది. విచారణ నిమిత్తం పోలీసులు గోవింద్ నట్‌ను అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో ప్రశ్నించగా అసలు నిజం చెప్పాడు.

## తెలంగాణలో కొత్త ఇంధన విధానం..

మెగావాట్ల ఉత్పత్తి జరుగుతోందని వెల్లడైంది. .సామర్థ్యం పెంపు అవసరం
తెలంగాణలో ప్రస్తుతం సాధారణంగా రోజువారీ విద్యుత్ డిమాండ్ 15,747 మెగావాట్లుగా ఉంది. హరిత ఇంధనాన్ని పూర్తిగా వినియోగించినట్లయితే, ఈ డిమాండ్ కంటే రెట్టింపు స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చని అంచనా. 2024-25 ఆర్థిక సంవత్సరంలో, హరిత ఇంధన ఉత్పత్తిని పెంచే రాష్ట్రాలకు ప్రోత్సాహకాలకు అందిస్తోంది. ఇందు కోసం కేంద్రం రూ. 18,853 కోట్లు కేటాయించినట్టు కేంద్ర పునరుత్తేజక ఇంధన వనరుల మంత్రిత్వ శాఖ (ఎంఎన్ఆర్ఎ) పేర్కొంది.

దేశవ్యాప్తంగా లక్ష్యాలు
2030 నాటికి దేశంలో హరిత ఇంధన సామర్థ్యాన్ని 500 గిగావాట్లకు చేరువ చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పత్తి పెంపు కోసం పలు కేంద్ర పథకాలు అందుబాటులో ఉన్నాయి. 'ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన' కింద సబ్సిడీతో సౌర విద్యుత్ ఏర్పాటుకు ప్రోత్సాహకాలు ఇవ్వబడుతున్నప్పటికీ, తెలంగాణలో కేవలం 4,300 ఇళ్లకు మాత్రమే దరఖాస్తులు వచ్చాయి.పీఎం కుసుమ్ పథకంపై స్పందన లేకపోవడం
వ్యవసాయ బోర్ల వద్ద సౌర విద్యుత్ ఏర్పాటుకు కేంద్రం అమలు చేస్తున్న 'పీఎం కుసుమ్' పథకం కింద కూడా రాష్ట్రంలో ఆశించిన స్పందన లభించలేదు. పంటలు లేని సమయంలో సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేసి, అది రాష్ట్ర విద్యుత్ గ్రిడ్‌కి సరఫరా చేస్తే, రైతులకు యూనిట్‌కి రూ. 3 చెల్లించనున్నట్లు డిస్కంల నిబంధన ఉంది. దీనివల్ల రైతులకు అదనంగా ఆదాయం వస్తుంది, అయినప్పటికీ స్పందన కొరవడిందని ఎంఎన్ఆర్ఈ స్పష్టం చేసింది.

తెలంగాణలో కొత్త ఇంధన విధానం
తెలంగాణలో త్వరలోనే కొత్త నూతన ఇంధన విధానం అమలులోకి రానుందని, రాష్ట్రం పీఎస్పీ ప్రాజెక్టుల ఏర్పాటుకు జాతీయ జల విద్యుత్ సంస్థ సహకరించడానికి ముందుకొచ్చినట్లు అధికార వర్గాలు తెలిపాయి.

## అమృత్ పథకం చుట్టూ తెలంగాణ రాజకీయం..

చేస్తుంటే.. మరోవైపు మంత్రి పొంగులేటిని ఉద్దేశించి కందాల చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి.

కేటీఆర్ ఆరోపణలు.. పొంగులేటి కౌంటర్..
సీఎం రేవంత్ రెడ్డి బావమరిది సృజన్‌రెడ్డికి చెందిన సంస్థకు అర్హతలు లేకున్నప్పటికీ రూ.8,888కోట్ల విలువైన అమృత్ పథకం టెండర్‌ను అక్రమంగా కట్టబెట్టారని కేటీఆర్ ఆరోపించారు. అమృత్ టెండర్లలో కేటీఆర్ ఆరోపణల నిజమని తేలితే మంత్రి పదవికి రాజీనామా చేస్తానని.. అబద్ధమని తేలితే కేటీఆర్ రాజీనామా చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సవాల్ విసిరారు. సృజన్ రెడ్డి స్వయానా తన అల్లుడేనని అమృత్ టెండర్లలో ఎలాంటి అవినీతి జరగలేదని.. కేటీఆర్ సమాచారం లేకుండా ఈ అంశంపై మాట్లాడారని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు.కేటీఆర్ ఆరోపణలు నిజమని తేలితే మంత్రి పదవికి రాజీనామా చేస్తానని.. ఆరోపణలు అబద్ధమని తేలితే కేటీఆర్ రాజీనామా చేయాలని పొంగులేటి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు.

## డ్రైనేజీ పనులను ప్రారంభించిన పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రవీందర్ రెడ్డి





కాజీపేట సెప్టెంబర్ 24 ( నమస్తే హైదరాబాద్ )పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి 47 వ డివిజన్ భవాని నగర్ బాలాజీ నగర్ లో 40 లక్షల రోడ్లు మరియు డ్రైనేజీలు పనులు ప్రారంభించడం జరిగినది . మరియు ఇంటిరియల్ కాలనీవాసులు వాళ్ళ కాలనీ సమస్యలపై ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో వినతి పత్రం ఇవ్వడం జరిగింది వాళ్ల సమస్యలపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. అలాగే 47 డివిజన్లో కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలి మాజీ కార్పొరేటర్ గోల్కొండ రాంబాబు కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంకుష్ 47వ డివిజన్ అధ్యక్షుడు షేక్ ఆజ్గర్ మైసారపు సిరిల్ లారెన్స్, ఇప్ప శ్రీకాంత్, దొంగల కుమార్, చిలువేరు విజయభాస్కర్, బర్ల రాజ్ కుమార్, కొమరవెల్లి రమేష్, బబ్లు, నికుంజన వక్కల లక్ష్మి మానస మధు, బుసపాక శ్రీనివాస్, పోగుల శ్రీనివాస్, జరిపోతుల వెంకన్న, భాను, మాతంగి స్వామి, బండారి రాజేందర్, రాము, నర్సింగరావు, దార్ల రాజ్ కుమార్, యాదగిరి, వీరేష్, మరియు బాలాజీ నగర్, భవాని నగర్, ఇంపీరియల్ కాలనీ, కమిటీ సభ్యులు మరియు పెద్దలు పాల్గొన్నారు

# దామగుండం అడవిని కాపాడుకుందాం.

**ప్రకృతి వైపరీత్యాలు జరగకుండా అడవులను రక్షించుకుందాం.**

**- డిఎస్ఎ రాష్ట్ర కన్వీనర్ శ్రవణ్ పిలుపు**




హనుమకొండ, సెప్టెంబర్ 24 (నమస్తే హైదరాబాద్) దేశ భద్రత పేరుతో ఇండియన్ నేవీ దామగుండం రిజర్వ్ అడవుల్లో లో ఫ్రీక్వెన్సీ రాడార్ స్టేషన్ ను ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం హన్మకొండలోని అశోక జంక్షన్ వద్ద డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలియచేసారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ఆ సంఘ రాష్ట్ర కన్వీనర్, కో కన్వీనర్లు శ్రావణ్, గణేష్ లు మాట్లాడతూ దాదాపు మూడు వేల ఎకరాల్లో విస్తరించి ఉన్న దామగూడెం అడవిలో వన్య ప్రాణులు, ఔషధ మొక్కలతో పాటు కొన్ని లక్షల చెట్లు ఉన్న ఈ దామగుండం రిజర్వు ఫారెస్ట్ భూములను నరికి వేస్తూ ఆ స్థలంలో ఇండియన్ నేవికి చెందిన లోఫ్రీక్వెన్సీ రాడార్ స్టేషన్ ను ఏర్పాటు చేయడం వలన ఆ ప్రాంతంలో పర్యావరణం దెబ్బ తీనడమే కాకుండా, ఆ అడవిని నమ్ముకొని జీవిస్తున్న ప్రజలు ఉపాధిని కోల్పోతారని, ఒక వైపు దేశంలోని ఢిల్లీ లాంటి రాష్ట్రాలు కాలుష్యం వల్ల తీవ్ర అనారోగ్యానికి శ్వాస సంబంధిత వ్యాధిలకు గురౌతున్న ఈ తరుణంలో అడవులను పెంచడం పక్కన బెట్టి ఉన్న సహజమైన వైవిధ్యమైన అడవులను నరికి వేస్తూ రాడార్ స్టేషన్ నిర్మించడం అనేది ప్రజా వ్యతిరేక చర్య అని, అభివృద్ధి చెందిన అమెరికా చైనా, దుబాయ్ లాంటి ఇతర దేశాలు ఎడారులను సైతం ఆడవులుగా మారుస్తుంటే కేవలం మన దేశంలో మాత్రం అందుకు భిన్నంగా అడవులను నాశనం చేస్తున్నారని, ఇలాంటి ప్రాజెక్టులును ప్రజలు, సైంటిస్టులు, ప్రకృతి ప్రేమికులు వ్యతిరేకించిన ప్రతి సారి ఇది దేశ భద్రతకు సంబంధించిన విషయం అని మొత్తం సమస్యనే పక్క దారి పట్టిస్తున్నారని అన్నారు. వందల ఎకరాల అడవిని లక్షల చెట్లను నరికి దానికి కంపెన్సేషన్ కింద మొక్కలు నాటుతాం అని నేవీ అధికారులు అనడం హాస్యాస్పదంగా ఉందని, ఒక మొక్క వృక్షంగా మారడానికి కొన్ని ఏళ్లు పడుతుందని, వారు పెట్టె ఆ చెట్లు అడవిగా మారడానికి వందల ఏళ్లు పట్టొచ్చని , నేవీ అధికారులు పెట్టే ఆ చిన్న చిన్న శోకేజ్ మొక్కలు నిజంగా కంపెన్సేట్ చేస్తాయా? అని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అడుగుతున్నామన్నారు. అలాగే ఒకవేళ రాడార్ స్టేషన్ దేశ భద్రతకు సంబంధించిందే ఐతే మరి అక్కడ నిర్మించే రాడార్ స్టేషన్ వల్ల వచ్చే రేడియేషన్ కు గురయ్యే ప్రజలు ఈ దేశస్థులు కాదా? హైదరాబాద్ కు ఆక్సిజన్ ఇచ్చే అడవి ఈ దేశంలో భాగం కాదా? రాడార్ స్టేషన్ ను దేశంలో మరో చోట నిర్మించాలని, సహజ సిద్ధమైన ఈ అడవి అనేది కొన్ని వందల ఏళ్లుగా ఉన్న వట వృక్షాలకు వైవిధ్యానికి ఒక పేరు గాంచిందని, ఒకవైపు రిజర్వ్ ఫారెస్ట్ అని గుర్తిస్తునే అదే రిజర్వ్ ఫారేస్టును నేవీకి అప్పగించడం ఏంటని వారు ప్రశ్నించారు. ఇప్పటికే మన ఇళ్లలో ప్లాస్టిక్ చెట్లను పెట్టుకునే స్థాయికి వెళ్ళామంటే రానున్న రోజుల్లో ప్రకృతిలో జరిగే విద్వంసాలను గుర్తు చేసుకుంటూ ఇటీవల కేరళ రాష్టంలోని వాయనాడ్ ప్రాంతంలో ప్రకృతి వైపరీత్యం లాంటి ఘటనలు మళ్లి మళ్లీ జరగకుండా మనం అడవులను, ప్రకృతిని రక్షించుకోవాలన్నారు. అలాగే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హన్మకొండ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ, శరత్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు అనిల్, అభినయ్, శిరీష,చందన, కళ్యాణి, జయరాం, అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ స్ఫూర్తి సేవా రత్న జాతీయ అవార్డు గ్రహీత హెడ్ కానిస్టేబుల్ జయరాజ్



కాజీపేట సెప్టెంబర్ 24 (నమస్తే హైదరాబాద్ ) హనుమకొండ జిల్లా. కాజీపేట మండలం మడికొండ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న జయరాజ్
స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా %చీ+ూ %ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ (రెగ్డ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కింద)
స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా %చీ+ూ% హానర్ వారు సామాజిక కార్యకర్త,గుండబత్తిన జయరాజు (పోలీస్) బ్లడ్ ఆర్గనైజేషన్,బ్లడ్ మోటివేటెడ్ సామాజిక పని,మహిళా ఉపాధి, నిరుపేద కుటుంబాలకు రైస్ బ్యాగులు సాయం చేశారు, బాలల రక్షణ, ప్రజారోగ్యం, మానవ హక్కులు, ఇతర రంగాలలో అతను చేసిన శ్లాఘనీయ సహకారానికి గుర్తింపు, ప్రశంసలతో స్ఫూర్తి అంతర్జాతీయ అవార్డు వారు ప్రకటించారు.

ఈ క్లిష్ట సమయంలో మీ కృషి ,మద్దతు కోసం చాలా ధన్యవాదాలు,మీ మానవత్వం,సామాజిక సేవా దయ,శక్తి చాలా ప్రశంసించబడ్డాయి. ప్రతికూల పరిస్థితులలో మన దేశానికి మార్గదర్శకంగా నిలిచినందుకు ధన్యవాదాలు. గుండబత్తిన.జయరాజు(పోలీస్)కు స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ ప్రధానం ప్యూర్ స్మైల్ చారిటబుల్ ట్రస్ట్ సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గత 16 సంవత్సరాలుగా చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి ప్యూర్ స్మైల్ చారిటబుల్ ట్రస్ట్ సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్, ఈనెల 29న హైదరాబాద్ కింగ్ కోటి తిలక్ రోడ్డు బొగ్గులకుంటలోని తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియంలో ప్రముఖుల చేతులమీదుగా స్ఫూర్తి ఇంటర్నేషనల్ అవార్డు బుక్ ఆఫ్ రికార్డును అందించడం జరుగుతుందని స్ఫూర్తి ఇంటర్నేషనల్ ఓల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నిర్వాహకులు తెలిపారు. కరువన కాలంలో మూడు నెలల పాటు కూలీలకు, పేద కుటుంబాలకు రోజుకు రెండు పూటలా భోజనంతోపాటు, నిత్యవసర సరుకులు మాస్కులు పంపిణీ,కూరగాయల పంపిణీ, అందించడం జరిగిందని తెలిపారు. ఈ సేవతో పాటు నిత్సాహ నాయకులకు నిర్భాగ్యులకు ఆపదలో రక్తం సహాయం చేశాను, సమాజంలో నిరుపేద కుటుంబాలలోని ఆపదలో ఉండి రక్తం అవసరం ఉన్నవారికి రక్తం అందించడం.బ్లడ్ ఆర్గనైజేషన్,బ్లడ్ మోటివేటెడ్

అలా ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలను చేపడుతూ ముందుకు వెళుతున్న జయరాజు స్ఫూర్తి ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ ఎంపిక చేసామన్నారు. ఈ అవార్డు అందుకోవడం ఎంతో సంతోషం ఉందని జయరాజు(పోలీస్) తెలిపారు

# తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు కొనసాగించాలి

## తుంగతుర్తి మండల ఆర్యవైశ్య సంఘం సభ్యుల డిమాండ్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 24: తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును యధావిధంగా కొనసాగించాలని తుంగతుర్తి మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్యవైశ్య సంఘం సూర్యాపేట జిల్లా రాజకీయ కమిటీ చైర్మన్ తాటికొండ సీతయ్య మాట్లాడుతూ....దేశ స్వాతంత్ర పోరాటంలో తనదైన పాత్ర పోషించి తెలుగు భాషాభిమానుల అభిమానం చూరగొన్న అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును తెలుగు విశ్వవిద్యాలయం నుండి తొలగించడం బాధాకరమని, ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. అంతటి మహనీయుని పేరును తొలగించే విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలని ఆయన కోరారు. పొట్టి శ్రీరాములు ఏ ప్రాంతానికో ఏ రాష్ట్రానికి చెందిన వ్యక్తి కాదని దేశం గర్వించదగ్గ నాయకుడని హరిజనుల దేవాలయాల ప్రవేశాలపై, సమాజంలో వారి పట్ల ఉన్న వివక్షతను రూపు మాపటానికి తీవ్రంగా కృషి చేశారని ఆయన పేర్కొన్నారు, అటువంటి మహనీయుని పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల ఆర్యవైశ్యులు ప్రభుత్వంపై పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఈగ నాగన్న, కోశాధికారి మాశెట్టి వెంకన్న, భవన సంఘ ఉపాధ్యక్షులు తల్లాడ కేదారి, తల్లాడ శ్రీనివాస్, తల్లాడ బిక్షం తదితర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం...ఎమ్మెల్యే అరికపూడి గాంధీ



నమస్తే హైదరాబాద్( శేరిలింగంపల్లి న్యూస్) పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హాఫీజ్పేట్ డివిజన్,మాదాపూర్ డివిజన్ లకు చెందిన బాధితులు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు.మెరుగైన వైద్యం కోసం ఎమ్మెల్యే అరికపూడి గాంధీ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా రూ.6 లక్షలు మంజూరయ్యాయి.ఈ మేరకు మంగళవారం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ నివాసంలో ఆయన చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ నాయకులతో కలిసి బాధితులకు సిఎంఆర్ఎఫ్ చెక్కు, ఎల్ఓసి పత్రాలను అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని,నిరుపేదలకు అండగా ఉంటూ కార్పొరేట్ వైద్యం కోసం చెక్కులను మంజూరు చేసి వారికి భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రఘునాథ్ యాదవ్, ప్రసాద్, సాంబశివరావు, శ్రీనివాస్ , గుమ్మడి శ్రీనివాస్, డీఎస్ ఆర్ కె ప్రసాద్, పురెందర్ రెడ్డి, సైదేశ్వర్, ప్రశాంత్, పూర్ణ, మరియు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్లతో కలిసి షిల్లాంగ్‌లో డిప్యూటీ మేయర్..




నమస్తే హైదరాబాద్( శేరిలింగంపల్లి న్యూస్) జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీలత ఆధ్వర్యంలోని కార్పొరేటర్లు షిల్లాంగ్‌లో, స్వచ్ఛ గ్రామంగా పేరొందిన మాఫ్లీనాంగ్‌లో పర్యటించారు. ఆసియాలోనే అత్యంత పరిశుభ్ర నగరంగా గుర్తింపు పొందిన మాఫ్లీనాంగ్‌లో గ్రామస్తులు పరిశుభ్రత కోసం అనుసరిస్తున్న విధానాల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతారెడ్డి కార్పొరేటర్లు,ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాస రావు, దొడ్ల వెంకటేష్ గౌడ్,మంజుల రఘునాథ్ రెడ్డి , మాధవరం రోజాదేవి రంగారావు లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేఘాలయ రాష్ట్ర రాజధాని షిల్లాంగ్ లో స్వచ్ఛ గ్రామంగా పేరొందిన మాఫ్లీనాంగ్ లో పర్యటించామని, ఆసియాలోనే అత్యంత పరిశుభ్ర నగరంగా గుర్తింపు పొందిన మాఫ్లీనాంగ్ లో గ్రామస్తులు పరిశుభ్రత కోసం అనుసరిస్తున్న విధి విధానాల పై వారిని అడిగి తెలుసుకున్నామని అన్నారు. అదేవిధంగా మేఘాలయ, షిల్లాంగ్ మున్సిపల్ బోర్డు లోని వివిధ ప్రాంతాలలో పారిశుధ్యం , వ్యర్థాల నిర్వహణలో అవలంభిస్తున్న విధి విధానాలను, పట్టణ అభివృద్ధి పద్ధతులు, పురపాలక సేవలపై అమలవుతున్నా ఉత్తమ పద్ధతులను సేకరించి, విజయవంతమైన పారిశుధ్య విధానాలను పరిశీలించి హైదరాబాద్ మహా నగరంలో అమలు పరిచేందుకు తమవంతు కృషి చేస్తామని వారు తెలిపారు.

# జనగాం సబ్ జైల్ నుంచి విడుదలైన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



దేవరుప్పుల ( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలంలోని చిన్నమదూరు గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వంగ అర్జున్. గొడుగు మల్లికార్జున్ పై శనివారం కాంగ్రెస్ పార్టీ అక్రమ కేసులు పెట్టి జనగాం సబ్ జైలుకు పంపించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అండగా నిలిచారు. మంగళవారం జనగాం సబ్ జైల్ నుంచి వంగ అర్జున్ ,గొడుగు మల్లికార్జున్ సాయంత్రం విడుదలయ్యారు. ఈ సందర్భంగా వంగ అర్జున్ మల్లికార్జున్ మాట్లాడుతూ. కావాలనే కాంగ్రెస్ పార్టీ మాపై తప్పుడు కేసులు పెట్టారని ఎన్ని కేసులు పెట్టిన భయపడే సమస్య లేదని అన్నారు. మాకు చట్టాలపై గౌరవం ఉందని అందుకే న్యాయమే గెలిచిందని తెలిపారు. మాకు సహకరించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులకు కుటుంబ సభ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. వారిలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పల్ల సుందర్ రాంరెడ్డి, మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, రామ్ సింగ్, మలిపెద్ది శ్రీనివాస్ రెడ్డి, కోతి ప్రవీణ్, తాటి పెల్లి మహేష్, కారు పోతుల బిక్షపతి , ఆలకుంట్ల యాదగిరి, కొల్లూరి సోమయ్య, మెడ దయాకర్, బానోతు రాజన్న, కాడబోయిన యాదగిరి,చంద్రమౌళి, మేడ విద్యాసాగర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, తదితరులు ,పాల్గొన్నారు


# రేషన్ డీలర్ల చలో పటాన్ చెరువు బహిరంగ సభకు బయలుదేరిన నాగారం మండల రేషన్ డీలర్లు



నాగారం,నమస్తే హైదరాబాద్ :(సెప్టెంబర్24) హైదరాబాదు పటాన్ చెరువులో మంగళవారం జరిగే రాష్ట్ర రేషన్ డీలర్ల బహిరంగ సభకు బయలుదేరిన నాగారం మండల రేషన్ డీలర్లు.ఈ సందర్భంగా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు పాశం సరస్వతి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రేషన్ డీలర్లు నిత్యం ప్రతినెల ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని, అసెంబ్లీ ఎన్నికల ముందు రేషన్ డీలర్లకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని, అదేవిదంగా మా రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు అయిన ప్రతిరేషన్ డీలర్ కు గౌరవ వేతనం ఇవ్వాలని,ఆరోగ్య రీత్యా డీలర్ కు హెల్త్ కార్డు,తన కుటుంబానికి ఆరోగ్య భద్రత కార్డు ఇవ్వాలని,హమాలి దిగుమతి ప్రభుత్వమే భరించాలని,ఎమ్ ఎల్ ఎస్ గోదాము నుండి డీలర్ కు బియ్యం పంపిస్తున్నప్పుడు ప్రతి బస్తాను సరైన తూకం వేసి పంపించాలని,డీలర్ సహాయకునికి ఆర్థిక పరిహారం చెల్లించాలని తదితర డిమాండ్లతో జరిగే బహిరంగ సభకు తరలి వెళ్లటం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం మండల ఉపాధ్యక్షులు తడకమళ్ళ నాగమల్లయ్య,పుష్పాంజలి,వినిత,మట్టమ్మ,దేవకమ్మ,రజిత సూరయ్య,ఉప్పలయ్య, లింగయ్య,నరేష్,సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# మజ్జిగ కరుణాకర్ అక్రమాలపై బ్యాంకు డీజీఎం కి వినతిపత్రం.

ఘట్కేసర్ సెప్టెంబర్ 24 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని రైతు సేవా సహకార సంఘం మాజీ మేనేజింగ్ డైరెక్టర్ మజ్జిగ కరుణాకర్ యూనియన్ బ్యాంక్ లీజ్ అక్రమాలపై చర్యలు తీసుకోవాలని చందుపట్ల ధర్మారెడ్డి యూనియన్ బ్యాంక్ డీజీఎం కి వినతి పత్రం అందజేశారు



# వివేకానంద నగర్ లో బిజెపి సభ్యత్వ నమోదు



కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్): సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా నిర్వహిస్తున్న బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం శేర్లింగంపల్లి అసెంబ్లీ , వివేకానంద నగర్ డివిజన్లోని సుమిత్ర నగర్ లో ఇంటింటికి తిరుగుతూ బిజెపి సభ్యత నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ నరేష్ విచ్చేసి సభ్యత్వ కార్యక్రమని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ అభివృద్ధి ఆకాంక్షించే వాళ్ళందరూ నరేంద్ర మోడీకి మద్దతుగా బిజెపి లో చేరాలని కోరారు. బిజెపి రాష్ట్ర నాయకులు నరేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు నర్సింగరావు, సీనియర్ నాయకులు శ్రీహరి యాదవ్, శంకరన్న, లలిత రెడ్డి, మమత హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీగా ప్రజలకు సేవలందించాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



హనుమకొండ, సెప్టెంబర్ 24 (నమస్తే హైదరాబాద్) వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రజలకు నిజాయితీగా సేవలందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు ్న ఇటీవల శిక్షణ పూర్తిచేసుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కు కేటాయించబడిన 19 మంది నూతన ట్రైన్ ఎస్సైలు బుధవారం వరంగల్ పోలీస్ కమీషనర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. యూత్ ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ముందుగా విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకొని సబ్ ఇన్స్పెక్టర్లను అభినందించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించే అవకాశం కేవలం పోలీసులకు మాత్రమే ఉంటుందని. అలాంటి పోలీసు ఉద్యోగాల్లో చేరినందుకు ప్రతి ఒక్కరూ గర్వపడాలని. ప్రజలకు సేవలందిస్తూ పోలీస్ శాఖకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని పోలీస్ కమిషనర్ సూచించారు

# పలు కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలం కేంద్రంలోని బుర్ర ప్రమీల (55),అప్పిడి సోమిరెడ్డి ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న నియోజకవర్గం ఇంచార్జి ఝాన్సి రెడ్డి వారి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం

సీతారాంపురం,గ్రామానికి చెందిన చీమల బీరయ్య, ఇల్లందుల ఎల్లయ్య ఇటీవల మృతి చెందగా, విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి ఝాన్సి రెడ్డి వారి చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు వారి కుటుంబ సభ్యులకు ప్రగడసానుభూతిని తెలిపారు.కడవెండి గ్రామానికి చెందిన బాష్పాక బిక్షపతి కి ఇటీవల కాలుకి సర్జరీ కాగా వారిని పరామర్శించారు.

అనంతరం.దేవుని గుట్ట తండా లో బానోతు రాము ఇటీవల మరణించగావారి కుటుంబాన్ని పరామర్శించారు.

మరియు దేవుని గుట్ట తండా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ భాస్కర్ ఇటీవల కాలకి సర్జరీ కాగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలోని . కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నల్ల శ్రీరాములు .జిల్లా నాయకులు, మండల పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, ఎన్ ఎస్ యూ ఐ,నాయకులు మహిళ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# డివిజన్ సమస్యలపై మాట్లాడిన కార్పొరేటర్..విజయశ్రీ రాజాలి



కాజీపేట సెప్టెంబర్ 24 (నమస్తే హైదరాబాద్ )జి డబ్ల్యూ ఎం సి లో జరిగిన కౌన్సిల్ సమావేశంలో స్థానిక సమస్యలపై మాట్లాడుతున్న 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ శ్రీ సయ్యద్ రజాలి డివిజన్లో ఉన్న స్మశాన వాటికను మోడల్ స్మశాన వాటిక చేయాలని డివిజన్లో ఉన్న స్లమ్ ఏరియాలో అందరికీ సిసి రోడ్లు డ్రైన్లు కరెంటు పోల్స్ విద్యుత్ దీపాలు సెంట్రల్ లైటింగ్ సిస్టం కుక్కల పట్టి వెహికల్ సిబ్బందిని పెంచాలని అలాగే వాటర్ ట్యాంక్ స్వచ్ఛ ఆటో డివిజన్కు చెత్త ట్రాక్టర్ మంజూరు చేయాలని మంచినీటి సరఫరా దినం తప్పి దినం వచ్చే విధంగా అధికారులను ఆదేశించాలని మంత్రి శ్రీ కొండా సురేఖ కి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , రేవూరి ప్రకాష్ రెడ్డి కె ఆర్ నాగరాజు మేయర్ గుండు సుధారాణి నగర కమిషనర్ కోరడం జరిగింది.

# వైద్య ఖర్చులకు 25 వేలు ఇచ్చిన వెల్తూరి నగేష్



మేడిపల్లి సెప్టెంబర్ 24 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, బొడుప్పల్ మున్సిపల్, పాలకుర్తి నియోజకవర్గం లోని తొరూరు పట్టణంలో ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ కు గురై హైదరాబాదులోని కాకతీయ హాస్పిటల్ లో బ్రెయిన్ సర్జరీ అయిన మంగళపల్లి పరశురాములు కుటుంబానికి 25 వేల ఆర్థిక సహాయం అందించిన జనసేన పార్టీ, పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి వెల్తూరి నగేష్ .వివరాల్లోకెళ్తే వెల్తూరి నగేష్ నియోజకవర్గ ఒక కార్యకర్తకి ఆపద ఉ ందని తెలిసిసామల స్వాతి రెడ్డి కి ఫోన్ కాల్ చేసి తెలపగా, ఆ కుటుంబానికి తన వంతు సహాయంగా 15 వేల రూపాయలు వైద్య ఖర్చులు అందజేస్తానని స్వాతి రెడ్డి తెలిపారు, అదేవిధంగా జనసేన పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి వెల్తూరి నగేష్ మరియు తొర్రూరు మండల జనసేన పార్టీ నాయకుల కలిసి తమ వంతు సాయంగా మొత్తం 10,000 రూపాయలు మరియు సామల స్వాతి రెడ్డి ఇచ్చిన 15000 మొత్తం 25 వేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖాజా ఖాన్ (మార్కెటింగ్ మేనేజర్, కాకతీయ హాస్పిటల్), మండల నాయకులు సురేందర్, మధులు, పాల్గొన్నారు.

# ఐతోల్ ఉన్నత పాఠశాల లో న్యాయ విజ్ఞాన సదస్సు

## పిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి పుట్టా మానిక



నమస్తే హైదరాబాద్ : రాష్ట్ర న్యాయసేవా అధికార సంస్థ “ఆదేశానుసారం జిల్లా నాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఐతోల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు. మంగళ వారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సమవేశానికి ముఖ్య అతిథిగా పిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి పుట్టా మానిక హాజరై ప్రసంగిస్తూ పిల్లలు చదువు తప్ప వేరే ఆలోచన ఉండరాదు. ఉ పాధ్యముల చెప్పిన ప్రతి విషయాన్ని అవగాహన చేసుకుని మంచి ఉన్నత భవిషత్తును సాధించి మంచి ఉన్నత శిఖరాలను అధిరోహించలని. అన్నారు. పాఠశాల పిల్లల మొబైల్ వాడే సందర్భం లో మంచి విషయాలను గ్రహించాలి చెడ్డ వాటి జోలికి వెళ్ళకూడదు. తల్లిదండ్రుల ఫోన్ వాడే సందర్భలో మెసేజ్ వస్తే వాటిపైన క్లిక్ చేయరాదు. క్లిక్ చేసినా చొ బ్యాంక్ అకౌంట్ లో నుంచి డబ్బులూ కట్ అయే ఆస్కారం ఉంది. ఈ నెల 28న లోకలత్ నిర్వంచడం జరుసతుంది ఎవరైన రాజ్ అయే కేసులు ఉంటె వాటిని లోక్ అదాలతో లో పరిష్క రించుకోగలరు అని ప్రశంసించారు ఎవరయినా క్రిమినల్ కేసుల్లో ఉన్నట్లయితే వారికి ఆర్థిక స్థోమత లేకపోతే వారికి ఉచ్చితంగా న్యాయవాదీని నియమిస్తామని చెప్పారు. ఇట్టి కార్య మం మదు సుధన్ రావు. బాబు. శ్యామ్ ప్రసాద్ రావు. రాంచందర్. సి ఐ కనకయ్య. పాఠశాల ప్రధానోపాఝ్మయులు భాస్కర్ రెడ్డి, పార్సియులు, సంస్థ సిబ్బంది కేశవరెడ్డి, రాజు పాల్గొన్నారు.

# మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే ని కలిసిన నల్ల శ్రీరాములు ఆయన సతీమణి



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్): దేవరుప్పుల మండలంలో నిర్మల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆయన సతీమణి కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసి నల్ల అండాలు తొర్రూర్ క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిపుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు మాట్లాడుతూ. పాలకుర్తి నియోజకవర్గం లో ప్రజలకు సేవలందిస్తూ పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. పాలకుర్తిలో అభివృద్ధి నెంబర్ వన్ గా తీర్చిదిద్దాలని ముందుకు పోతున్నారని తెలిపారు .ప్రజలకు ఇచ్చిన మాట తప్పకుండా నెరవేరుస్తున్నారని అన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందించిన కొండల్ రెడ్డి



పోచారం సెప్టెంబరు 24 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపల్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఆదేశానుసారం లబ్ధిదారులకు అందించిన పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అందించారు, లబ్ధిదారులు వివరాలు కే.మల్లీశ్వరి కి 60,000 రూపాయలు, ఎన్.రేఖ 27,000 రూపాయలు, బి. ప్రమీల 24,000 రూపాయలు, పి. ఎల్లయ్య 13,500 రూపాయలు, చక్రపాణి 9,000 రూపాయలు గా చెక్కులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని దీనిని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రెడ్డియ నాయక్, కౌన్సిలర్ గొంగోళ్ల మహేష్ , సీనియర్ నాయకులు నల్ల వెల్లి శేఖర్, ముదిరాజ్ అకిటి బల్ రెడ్డి, మీసాల రాజేష్, పుట్ట ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# హంస మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో...క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం

## రక్తదాన శిబిరం ఏర్పాటు




నమస్తే హైదరాబాద్ : ఎన్ఎస్ఎస్ డే సందర్భంగా ములుగు మండల పరిధిలోని క్షీరసాగర్ హంస మెడికల్ కళాశాల, మరియు పరిశోధన కేంద్రంలో మంగళవారం విద్యార్థులు రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా హంస వైద్య కళాశాల, పరిశోధన కేంద్రం విద్యార్థులకు ఫ్లాష్ మోబ్, ఆడ పిల్లల సంరక్షణ, రోడ్డు ప్రమాదాలు, రహస్య కెమెరా, స్వచ్ఛత భారత్ తదితర అంశాలపై అవగాహన, కార్యక్రమాలు, నిర్వహించారు. కాగా రక్త దాన శిబిరాన్ని డైరక్టర్ డాక్టర్ ఉమేష్ ప్రారంభించి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్త ప్రాముఖ్యత వివరించారు. అనంతరం విద్యార్థులు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమ%శీ% నిర్వహించగా, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సాహెర్ నూరుస్ ఖాన్, ఎన్ఎస్ఎస్ యూనిట్ సభ్యులు డాక్టర్ పి వి సాయి సంతోష్ కిరణ్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్, డాక్టర్ వి ఆర్ పి అనినాష్, డాక్టర్ మస్తాన్ వలి, కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఉమేష్, డాక్టర్ పద్మజ, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కత్తి శ్రీనివాస బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

## పిఆర్టియు జిల్లా శాఖ అధ్యక్షులు శశిధర శర్మ



నమస్తే హైదరాబాద్ : ఉపాధ్యాయులు, విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వంపై వత్తడి పెంచుతున్నట్లు పిఆర్టియు జిల్లా శాఖ అధ్యక్షులు శశిధర శర్మ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం గజ్వేల్ మండల శాఖ అధ్యక్షులుగా సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా లింగం ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ధ్రువీకరణ పత్రం అందజేస్తూ ఆయన వారికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వర్గల్ మండల విద్యాదికారి సునీతను వారు ఘనంగా సన్మానించారు. ఉ పాధ్యాయుల సంక్షేమం లక్ష్యంగా పిఆర్టియు ముందుండి పోరాటం చేస్తుందని, ఎన్నో జీవోలు సాధించిన ఘనత తమ సంస్థకే దక్కిందని అన్నారు. అయితే ఇబ్బందిగా మారిన ఉపాధ్యాయుల కేటాయింపు, పిఆర్సి అమలు, డిఏ పెంపు తదితర అంశాలపై ప్రభుత్వంపై ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి ద్వారా వత్తడి తెస్తూ సాధించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, గజ్వేల్ మండల మాజీ అధ్యక్షులు వేమారెడ్డి, ఎన్నికల అధికారులు జగదేవపూర్ మండల శాఖ అధ్యక్షులు చిలుకూరి వెంకటరామిరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పిన్నింటి రామకృష్ణారెడ్డి, సిద్దిపేట జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పంతం వెంకట రాజం, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఖాతా ల నుంచి 1 కోటి 49 లక్షల 50 వేల ట్రాన్స్ఫర్

నమస్తే హైదరాబాద్ : ప్రజల ఖాతా ల నుంచి 1 కోటి 49 లక్షల 50 వేల ట్రాన్స్ఫర్ చేసుకున్న ఉద్యోగి పై కేసు నమోదు చేసినట్లు ఎస్ రాములు యాదవ్ తెలిపారు.మంగళవారం అచ్చంపేట ఎస్ బి ఐ మేనేజర్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నట్లు ఎస్ ఐ తెలిపారు.వివరాల లోకి వెళ్ళితే అచ్చంపేట ఎస్బిఐ బ్రాంచ్ లో సీనియర్ అసోసియేట్ గా పనిచేస్తున్న భూమి రెడ్డి కిరణ్ కుమార్ తండ్రి మనోహర్ స్వస్థలం కడప జిల్లా ప్రస్తుతం అచ్చంపేట అనే అతను 2018 సంవత్సరం నుంచి 2023 సంవత్సరం వరకు అట్టి ఎస్బిఐ ఏసీబీ బ్రాంచ్ లో అకౌంట్లు కలిగి ఉన్న అమాయకపు ఖాతాదారుల సేవింగ్ అకౌంట్ లో నుండి వారికి తెలియకుండా మోసపూరితంగా వారి ఖాతాలో ఉన్న డబ్బులను 1 కోటి 49 లక్షల 50 వేల రూపాయలను విత్ డ్రా చేసి వాటిని తన భార్య అయిన శ్రీమతి సోమాల ప్రశాంతికి మరియు అదే బ్రాంచ్ లో ఉన్న వివిధ అకౌంట్లోకి బదిలీ చేసి అట్టి డబ్బులను తన స్వప్రయోజనాలకు వాడు వాడుకొని ఖాతాదారులను బ్యాంకును మోసగించి నమ్మకద్రోహం చేసిన కిరణ్ కుమార్ అనే ఎస్బిఐ బ్యాంకు ఉద్యోగి ఉద్యోగిపై బ్రాంచ్ మేనేజర్ గారి ఫిర్యాదు మేరకు అచ్చంపేట పోలీస్స్టేషన్లో కేసు నమోదు చేసియుండిరి. ఇట్టి వ్యక్తిని ఈరోజు అనగా తేదీ 25.09.2024 అచ్చంపేట సిఐ జి.రవీందర్ గారు అరెస్టు చేసి, కోర్టులో హాజరు పరుచగా అచ్చంపేట న్యాయమూర్తి గారు నిందితునికి రిమాండ్ విధించగా జైలుకు తరలించినట్లు ఎస్ ఐ రాములు యాదవ్ తెలిపారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..